



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 199

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 16 డిసెంబరు 2023


## 'ప్రజావాణి'కి పోటెత్తిన ప్రజలు.. ప్రజాభవన్ ముందు బారులు

- ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రజావాణి కార్యక్రమం
- తమ కష్టాలు చెప్పుకుని వినతులు ఇచ్చేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు
- కిలోమీటర్ మేర అర్జీదారుల బారులు



**తెలంగాణ, కలంకౌంటర్ :** తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ప్రారంభించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. ఈ నెల 8న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వానికి తమ కష్టాలు చెప్పుకుని వినతులు ఇచ్చేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలె ప్రజాభవన్‌కు నేడు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అర్జీలు ఇచ్చేందుకు వచ్చే వారితో దాదాపు కిలోమీటర్ మేర క్యూ ఏర్పడింది.గతంలో ప్రజాదర్బార్‌గా ఉన్న పేరును రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజావాణిగా మార్చి ప్రతి మంగళ, శుక్రవారాల్ల నిర్వహిస్తోంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమం జరగనున్నా.. 10 గంటల వరకు వచ్చిన వారికే అర్జీలు ఇచ్చే అవకాశం ఉండడంతో తెల్లవారుజాము నుంచే ప్రజాభవన్‌కు చేరుకున్నారు.

## జనాల ఇబ్బంది... సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ వెళ్లే సమయంలో నిబంధనల్లో స్వల్ప మార్పులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ నిబంధనల్లో కొన్నింటిని మినహాయించారు. ఈ మేరకు పోలీస్ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. తాను బయలుదేరడానికి ముందు నుంచే ట్రాఫిక్ నిలిపివేతలు చేయవద్దని, దీంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందిపడతారని తెలిపారు. ఈ మేరకు వారికి ఊరట కల్పించాలని సూచించారు. ఈ నేపథ్యంలో అధికారులు ట్రాఫిక్ నిబంధనల విషయంలో కాస్త వెసులుబాటు ఇచ్చేందుకు ఆలోచన చేస్తున్నారు. ఈ క్రమంలో సీఎం కాన్వాయ్ బయలుదేరే కొద్దిసేపటి ముందు వరకు వాహనాల రాకపోకలను యథావిధిగా అనుమతించే యోచనలో అధికారులు ఉన్నారు. ఇందుకు సంబంధించి ట్రాఫిక్, శాంతిభద్రతల విభాగం పోలీసులు సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోనున్నారు. సీఎం కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు అమలు చేసే అవకాశముంది.




# ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉండాలి

- 20 రోజుల ముందే ఎన్నికల షెడ్యూల్
- పెన్షన్ రూ. 3 వేలకు పెంపు నిర్ణయానికి కేబినెట్ ఆమోద ముద్ర
- ఆరోగ్య శ్రీ చికిత్స మొత్తం పరిమితి రూ.25 లక్షలకు పెంపునకు ఆమోదం
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వారికి డీఏ, డీఆర్
- మిచాంగ్ తుపాను బాధితులకు నష్ట పరిహారం అందించేందుకు కేబినెట్ ఆమోదం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి





**వెలగపూడి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ సీసీటీవీ సర్వైలెన్స్ ప్రాజెక్టుతో పాటు వివిధ జిల్లాల్లో రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ల ఏర్పాటు కోసం రూ.552 కోట్ల రుణ సేకరణకు ఏపీ కేబినెట్ అనుమతిచ్చింది. రుణ సేకరణకు ఏపీఎఫ్ఎస్ఎల్‌కు అనుమతివ్వాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన శుక్రవారం మంత్రి వర్గం సమావేశమైంది. ఈ భేటీలో మంత్రిమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం వెలగపూడి సచివాలయం లో రాష్ట్ర మంత్రివర్గం సమావేశం జరిగింది. సచివాలయంలోని మొదటి బ్లాక్‌లోని కేబినెట్ సమావేశ మందిరంలో కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. కేబినెట్ భేటీలో మొత్తం 45 అంశాలపై చర్చించారు. మిచాంగ్ తుపాను బాధితులకు నష్ట పరిహారం అందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెన్షన్ రూ. 3 వేలకు పెంపు నిర్ణయానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. యాంటి నక్సల్ ఆపరేషన్‌లో పని చేసే వారికి 15 శాతం అలవెన్స్ పెంపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కోర్టులలో పనిచేసే సిబ్బంది, పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా డీఏ, డీఆర్ చెల్లింపులపై కేబినెట్‌లో చర్చించారు. యాభై ఎకరాల లోపు ఉన్న 110 భూ కేటాయింపులను ఏపీఐఐసీకి కేటాయింపుపై చర్చ జరిగింది. ఏపీ స్టేట్ సీసీ టీవీ సర్వైవలెన్స్ ప్రాజెక్ట్‌కి రూ.552 కోట్లు బ్యాంక్ నుంచి అప్పు తీసుకోవడంపై కూడా చర్చించింది. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ఏర్పాటు ప్రతిపాదనపై కేబినెట్‌లో చర్చ జరిగింది. 'ఆడుదాం ఆంధ్ర'పై కేబినెట్‌లో చర్చించారు. సాధారణ ఎన్నికల నిర్వహణకు 982 తాత్కాలిక పోస్టులు అదనంగా క్రియేట్ చేయడంపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. సీఐడీ ప్రాంతీయ కార్యాలయం నిర్మాణానికి విజయవాడలోని రాయనపాడులో 20 సెంట్లు కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వైఎస్ఆర్ జగన్న

- 2లో




# రాష్ట్రంలో నియంతపాలన

- మాట్లాడే స్వేచ్ఛ లేనప్పుడు ఇదేం ప్రజాస్వామ్యం
- వైసీపీ నావకు చిల్లు పడింది..బయటపడే పరిస్థితి లేదు
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ ఎమ్మెల్యేలు





**గుంటూరు,కలంకౌంటర్ :** వైసీపీ నావకు చిల్లు పడింది..బయటపడే పరిస్థితి లేదు. దూకి పారిపోతే ప్రాణాలు కాపాడుకుంటారు..లేకపోతే కొట్టుకుపోతారు. ఇప్పటికే ఆ పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. వైసీపీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి తదితరులు టీడీపీ లో చేరిన

- 2లో

## జగన్‌ను కలిసి కృతజతలు తెలిపిన ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు



**అమరావతి,కలంకౌంటర్ :** సచివాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసి కృతజతలు తెలిపిన ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు దాదాపు పాతికేళ్ళుగా ప్రమోషన్లు లేక ఇబ్బంది పడుతున్న ఎంపీడీవోల సీనియారిటీ సమస్యలు పరిష్కరించి, కొత్తగా 51 డీఎల్‌డీవో పోస్టులు మంజూరు చేసి 250 మందికి పైగా ప్రమోషన్లు కల్పించినందుకు, కొత్తగా ఏర్పాటుచేసిన 26 డివిజన్లలో 26 డీఎల్‌డీవో పోస్టులు మంజూరు చేయాలని కోరగా అంగీకరించి, క్యాబినెట్‌లో ఆమోదముద్ర తెలిపిన ప్రభుత్వం. ఏపీజీఎఫ్ ఛైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన గ్రూప్ 1 అధికారుల సంఘం నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మహేష్, భార్గవి తదితరులు.

# అమరజీవి, సర్దార్ కు నివాళి



**తాడేపల్లి,కలంకౌంటర్ :** భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఇరువురి చిత్రపటాలకు సచివాలయంలో పూలు సమర్పించి నివాళులర్పించిన సీఎం వైఎస్ జగన్ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపీ నందిగం సురేష్.

# తాళాలు పగలగొడతానికి వచ్చిన సచివాలయ సిబ్బందిని అడ్డుకున్న జనసేన నాయకులు



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండల పరిధిలోని పెద్దప్రోలు అంగన్వాడి కేంద్రం వద్ద శుక్రవారం గ్రామ సచివాలయ మహిళా పోలీస్ మరియు గ్రామ రెవెన్యూ అధికారి,సచివాలయం ఉద్యోగస్తులు కలిసి అంగన్వాడీ కేంద్రం తాళాలు పగలగొడతానికి రాగా, వారిని జనసేన మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు అడ్డుకున్నారు. ప్రభుత్వం ఇలా వ్యవహరించడం సరైన నిర్ణయం కాదని, అంగన్వాడీలకు తగిన న్యాయం చేయాలని వారి డిమాండ్లను పరిష్కరించి ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు పోషాడపు రత్న గోపాల్, మండల పరిషత్ అధ్యక్షురాలు రావి దుర్గావాణి, తెలుగు మహిళ నాయకులు మోర్ల జయలక్ష్మి , యుగంధరి, జనసేన నాయకులు లోలాక్షుడు, నరేష్, రాఘవ తదితరులు పాల్గొన్నారు..

# పొట్టి శ్రీరాములుకు కాంగ్రెస్ పార్టీ నివాళి



**మోపిదేవి,కలంకౌంటర్ :** ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగ మోపిదేవి ఆర్యవైశ్య కళ్యాణమండపం దగ్గర అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కి కాంగ్రెస్ పార్టీ తరఫున నివాళులర్పించారు. ఆయన నిరాహారదీక్ష చేసి రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేసారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోసూరు రామాంజనేయులు అన్నారు.పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# అమరజీవి కి నివాళి





**నెల్లూరు,కలంకౌంటర్ :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలో అర్బన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షుడు కొండా ప్రవీణ్ శంకర్, జిల్లా నాయకులు పాల్గొన్నారు

# సాక్షి మృతికి మౌనం పాటించిన క్యాబినెట్



**అమరావతి,కలంకౌంటర్ :** మంత్రివర్గ సమావేశం జరుగుతుండగా ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మరణవార్త తెలుసుకున్న సీఎం వైయస్.జగన్. రోడ్డు ప్రమాదంలో సాబ్జీ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన ముఖ్యమంత్రి, మంత్రివర్గం.సాబ్జీ మృతికి కేబినెట్ సంతాపం. 2 నిమిషాలు మౌనం పాటించిన కేబినెట్ సభ్యులు.

# ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

శాశ్వత భు హక్కు, భూ రక్ష పథకం కోసం కేబినెట్ సబ్ కమిటీ, స్టీరింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉండాలి :** సీఎం జగన్ మాట్లాడుతూ 20 రోజుల ముందే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని, సర్వస న్నద్ధంగా ఉండాలని మంత్రులకు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి వరకు మంత్రులు పర్యవేక్షిస్తుండాలని నిర్దేశించారు. జనవరి నుంచి సామాజిక పెన్షన్లు రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంపు నిర్ణయానికి ఆమో దం. ఆరోగ్య శ్రీ చికిత్స మొత్తం పరిమితి రూ.25 లక్షలకు పెంపునకు ఆమోదం తెలిపారు. జనవరిలో చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాల అమలుకు ఆమోదం తో పాటు జనవరిలో ప్రారంభమయ్యే జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమానికి ఆమోదం తెలిపారు. మిచాంగ్ తుపాను పరిహారం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, విశాఖలో లైట్ మెట్రో ప్రాజెక్టు డీపీఆర్, విశాఖలో ఓ ప్రైవేటు విద్యాసంస్థకు 11 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు నిర్ణయానికి ఆమోదం తెలిపారు. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పజతకం అమలు కోసం కేబినెట్ సబ్ కమిటీ, స్టీరింగ్ కమిటీ నిర్ణయాలకు ఆమోదం తెలి పారు. రాష్ట్రంలోని 11 మెడికల్ కాలేజీల్లో యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల ఏర్పాటు, సిబ్బంది నియామకానికి ఆమోదం తెలిపారు. కోర్టుల సిబ్బంది, పింఛనుదారులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా డీఏ, డీఆర్ చెల్లింపులపై చర్చ జరిగింది. యాంటీ నక్సల్ ఆపరేషన్లలో పాల్గొనే వారికి 15 శాతం భృతి పెంపు నిర్ణయానికి ఆమోదం తెలిపారు. 110 భూ కేటాయింపుల వ్యవహారాలు ఏపీఐఐసీకి అప్పగించడంపై, రాష్ట్ర సీసీ టీవీ నిఘా ప్రాజెక్టు కోసం బ్యాంకు నుంచి రూ.552 కోట్ల రుణం తీసుకోవడంపై, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల మంజూరులో సంస్కరణలపై, ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలపై చర్చ జరిగింది. ఎన్నికల నిర్వహణ కోసం అదనంగా 982 పోస్టులు సృష్టించాలని నిర్ణయం తీసుకున్నారు.




# రాష్ట్రంలో నియంతపాలన

(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. జనవరి, ఫిబ్రవరిలో సైకిల్ స్పీడ్ మరింత పెరుగుతుంది. ఫ్యాన్ తిరగడం ఆగిపోతుంది. వారితో విభేదించారనే నెపంతో ఎంపీ రఘురామకృష్ణరాజును పోలీసు కస్టడీలో టార్చర్ చేశారు. ఇదేనా ప్రజాస్వామ్యం? జగన్ అన్ని సంప్రదాయాలను సర్వనాశనం చేశారు. అధికారంలోకి వచ్చాక జగన్ ఎప్పుడైనా ప్రజలతో మాట్లాడారా? రాష్ట్రంలో అరాచక సైన్యాన్ని వదిలిపెట్టారు. ఎన్నికలకు ముందు ముద్దులు.. ఇప్పుడేమో పిడిగుద్దులు. జగన్ ఒక అపరిచితుడు.. చెప్పింది ఒక్కటీ చేయరు. తల్లికి, చెల్లికి కూడా జగన్ అపాయింట్మెంట్ ఇవ్వరు. వైసీపీలో 11 మంది ఇన్ఛార్జిలను మార్చారు. 151 మందిని మార్చినా రాష్ట్రంలో వైసీపీ గెలిచే పరిస్థితి లేదన్నారు.

**మాట్లాడే స్వేచ్ఛ లేనప్పుడు ఇదేం ప్రజాస్వామ్యం :** రాష్ట్రంలో నియంతపాలన కొనసాగుతోంది. ఎవరూ ధైర్యంగా మాట్లాడే పరిస్థితి లేదు. రాష్ట్రంలో మాట్లాడే స్వేచ్ఛ లేనప్పుడు ఇదేం ప్రజాస్వామ్యం. వెనుకబడిన వర్గాలను బలపరిస్తేనే సామాజిక న్యాయం. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తామన్నారు. కేంద్రం మెడలు వంచలేదు కానీ.. కేంద్రం వద్ద మెడలు దించారు. తెదేపా హయాంలో పోలవరం పనులు 72శాతం పూర్తయ్యాయి. తెదేపా అధికారంలో ఉండి ఉంటే 2020 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసే వాళ్లం. పోలవరం పూర్తయితే ప్రతి ఎకరాకు నీళ్లు అందుతాయి. కానీ పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొంది. దేశంలోనే అత్యధికంగా ఏపీలో 24శాతం నిరుద్యోగం ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# పల్నాటి వీరుల తిరుణాల సందర్భంగా పులిహోర ,పొంగలి పంపిణీ

- ముఖ్య అతిథిలు పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డి






**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** కారంపూడి పట్టణము లో వీరుల తిరణాల సందర్భంగా నాలుగో రోజు కోడిపోరు విచ్చేసిన యాత్రికులందరికీ వాసవి సేవాదళ్ జిల్లా కమిటీ, వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ,కొమ్మారెడ్డి చలమారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి పులిహోర ,పొంగలి దాతల సహాయంతో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆతుకూరి సురేష్ ,బళ్ళారి ముక్కంటి ,సూరే వెంకటేశ్వర్లు, గరే రామారావు ,కిరాణా మర్చంట్ అసోసియేషన్ ,చీతిరాల వెంకట కోటేశ్వరరావు, ఆతుకూరి భాస్కర స్వామి ,దేవతి కామేశ్వరరావు ,కాకుమాను అంకారావు, కర్నాటి ప్రకాష్ రావు, బొగ్గవరపు సాయి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ముచ్చర్ల రామకోటేశ్వరరావు జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు భవిరిశెట్టి రామారావు ప్రధాన కార్యదర్శి గుండా ఉమామహేశ్వర ట్రెజరర్ కొత్తమాసు రామ్మోహన్రావు వాసవి సేవాదళ్ మహిళా కమిటీ అధ్యక్షురాలు గుండా నాగమల్లేశ్వరి ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత కన్వీనర్ భవిరిశెట్టి సీతామహాలక్ష్మి ఆర్యవైశ్య మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ కళా వేదిక ప్రపంచ సాహిత్య కళా ఉత్సవాల పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి

**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రీశ్రీ కళావేదిక ప్రపంచ సాహిత్య కళ ఉత్సవాల కరపత్రాన్ని శుక్రవారం తన కార్యాలయంలో శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లిశ్రీ శ్రీ కళావేదిక తెలుగు సాహిత్య అభివృద్ధికి సూచిక అని, అన్నారులి. ఈ నెల 16 ,17. తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా లోని,తాడేపల్లిగూడెంలో బుద్దాల కన్వెన్షన్ హాలులో ఏక బిగిన 30 గంటల 30 నిమిషాల 30 సెకండ్ల కాలంలో, నిర్విరామంగా కవితా గోస్టులు , కళా ప్రదర్శనలు, నృత్యాలు, నాటకీయ ఘట్టాలు , పాటలు , ఆధునిక సాహిత్యం పై పత్రసమర్పణలు జరగడం సాహిత్య సేవ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సాహిత్య యజ్ఞంలో వెయ్యి మంది సాహితీవేత్తలు, కళాకారులు పాల్గొనడం తనను అబ్బురపరిచిందన్నారు. శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు తెలుగు భాష అభివృద్ధికి చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. శ్రీ శ్రీ కళావేదికకు జాతీయ అధ్యక్షురాలుగా ఈశ్వరి భూషణంగారు అత్యంత అంకితభావంతో పనిచేస్తున్నారని, ఉపాధ్యాయురాలుగా, కవయిత్రిగా రచయిత్రిగా, ఆమె బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తుండటం ఎంతో ఆనందదాయకమన్నారు. జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని ఉచిత భోజన వసతి సదుపాయం కల్పించి పూలదండ మెమెంటో శాలువాలు సర్టిఫికెట్స్ తో సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. నవ యువ కవులను , ప్రోత్సాహం లేనివారిని ప్రోత్సాహం అందించడమే శ్రీ శ్రీ కళా వేదిక ప్రత్యేకత అన్నారు. ఇప్పటికే వెయ్యి మంది కవులు కళాకారులు రిజిస్ట్రేషన్ అయ్యారని వారందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఈశ్వరీభూషణం కోరారు. కార్యక్రమం లో వైఎస్సార్ సిపి నాయకులు కందుకూరు ఏఎంసి మాజీ చైర్మన్ తోకల కఒండయ్య, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు గంగవరపు వెంకటరావు, కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, కొండికందుకూరు సర్పంచ్ కుమ్మరి బ్రహ్మయ్య, గణేశం గంగిరెడ్డి, రహీం తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాదంలో ఏపీ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ దుర్మరణం

- ఉండి మండలం చెరుకువాడ సమీపంలో రోడ్డు ప్రమాదం
- ఏలూరు నుంచి భీమవరం వెళ్తుండగా యాక్సిడెంట్
- దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్న నేతలు



**ఏలూరు,కలంకౌంటర్ :** ఏపీలో ఈరోజు అత్యంత విషాదకర ఘటన చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ దుర్మరణం పాలయ్యారు. ఏలూరు నుంచి భీమవరం వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఉండి మండలం చెరుకువాడ సమీపంలో రెండు కార్లు ఢీకొన్న ఘటనలో ఆయన మృతి చెందారు. అంగన్ వాడీ వర్కర్ల సమ్మెలో పాల్గొని వెళ్తుండగా ఈ యాక్సిడెంట్ సంభవించింది. షేక్ సాబ్జీ మృతి పట్ల పార్టీలకు అతీతంగా నేతలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు.

# తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను

- నారా లోకేష్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

**విజయవాడ, కలంకౌంటర్ :** రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. శాసనమండలిలో వినిపించే ప్రజల గొంతు మూగబోయింది. ఉపాధ్యాయుల హక్కుల పోరాటయోధుడు షేక్ సాబ్జీ కి నివాళులర్పిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను.

# శోభా యాత్ర



**తిరువూరు (ఎన్ టీ ఆర్ జిల్లా),కలంకౌంటర్ :** అయోధ్య లో రామమందిరం ప్రారంభ సందర్భంగా తిరువూరు లో శ్రీరామ స్పర్శ అక్షింతలతో శుక్రవారం శోభా యాత్ర నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయం నుండి రాజుపేట వరకు ఈ యాత్ర సాగింది. శ్రీ కోదండ రామాలయం లో కమిటీ సభ్యులు శోభాయాత్రకు స్వాగతం పలికారు.

# హెచ్ఎండిఏలో బాధ్యతలు చేపట్టిన ఆమ్రపాలి

- జాయింట్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరణ



**హైదరాబాద్,కలంకౌంటర్ :** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ)లో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ గా ఆమ్రపాలి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. హెచ్ఎండిఏ కార్యదర్శి చంద్రయ్య, చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి, అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ డాక్టర్ బి. ప్రభాకర్ ఐఎఫ్ఎస్, ఎస్టేట్ ఆఫీసర్ కిషన్ రావు, ప్లానింగ్ డైరెక్టర్లు విద్యాధర్, శ్రీనివాస్, లీగల్ స్పెషలిస్ట్ యశస్వి సింగ్ లతో పాటు హెచ్ఎండిఏ అధికారులు, సిబ్బంది జాయింట్ కమిషనర్ ఆమ్రపాలిని కలసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె హెచ్ఎండిఏ ఉద్యోగుల సహకారంతో మరిన్ని కొత్త ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశం ప్రభుత్వం తనకు కల్పించిందని అన్నారు. తదుపరి మూసి రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి)గా ఆమ్రపాలి బాధ్యతలు చేపట్టి కార్పొరేషన్ అధికారులతో ఇంటరాక్ట్ అయ్యారు.

# ఘనంగా పొట్టిశ్రీరాములు వర్ధంతి

## అమరజీవి కి ఘన నివాళి



**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** స్థానిక బైపాస్ రోడ్ వాసవి భవన్ లో కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సన్నిధి సాయి, ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల కృష్ణ, యండూరి సురేష్,జయవరపు ప్రసాద్, ఊర సురేంద్ర,మామిడి కిషోర్, అకౌంటెంట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి కార్యక్రమం కోతి సెంటర్ లో నిర్వహించారు. అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఎండూరి సురేష్,తూనుగుంట్ల రంగనాయకులు, తుమ్మలపల్లి విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంఘం ఆధ్వర్యంలో



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి స్థానిక జిల్లా కోర్టు సెంటర్ లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సన్నిధి సాయి, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి కి ఘన నివాళి



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** అవనిగడ్డ లో అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి అన్ని సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిధులుగా సి ఐ ఎల్. రమేష్, ప్రపంచ. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్ పాల్గొనగా చెక్కా రామ్ సుదీర్, విస్సంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర తేజం అమరజీవి - ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆంధ్ర తేజం అమరజీవి పొట్టి శ్రీరాములని, ఆంధ్ర ప్రజల ఇతోధిక అభివృద్ధికి తన పంచప్రాణాలను ధార పోసిన ధీరోదాత్తుడని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 71. వ వర్ధంతిని పురస్కరించుకొని మహీధర్ రెడ్డి అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో ఈ దేశానికి దివిటీ లాగా వెలిగిన మహాత్ముడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన త్యాగం ఆంధ్రజాతి ఎన్నటికీ మరువదని, ఆయన బాటలో నేటి తరం నడవవలసి ఉన్నదని ఆయన కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులువైస్సార్సీపీ నాయకులు కుమ్మర బ్రహ్మయ్య, షేక్ రహీం, ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి శ్రీకాంత్, మురారిశెట్టి స్వామి,మోదడుగు నరసింహం,గుర్రం అల్లూరయ్య,ఓరుగంటి శంకర్, బొగ్గవరపు నరసింహం, కీర్తి సెల్ శ్రీను, కనుమర్లపూడి మురళి,చేగు శేషారావు, వెంకన్న తదితరులు పాల్గొని అమరజీవికి ఘనంగా నివాళులర్పించారు.









**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం లో అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి కార్యక్రమం కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ నివాసంలో నిర్వహించారు. పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్, వాసవి ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ తాడేపల్లి మెహెర్ బాబా, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ,శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీ కృష్ణ, ఆర్యవైశ్య యువజన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సన్నిధి సాయి, గుడివాడ మెహెర్ ప్రకాష్,వైసీపీ యూత్ విభాగం రాష్ట్ర కార్యదర్శి వేముల కృష్ణ, కార్పొరేటర్లు అన్నం ఆనంద్, దింటకుర్తి సుధాకర్, జల్లూరి గోపీ, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఉపాధ్యక్షుడు సామా కాంతారావు, కొప్పర్తి రవిశంకర్, ఊర రామాంజనేయులు, ఉదయగిరి సతీష్,వాసవి క్లబ్ ఐ పి సి యండూరి సురేష్, టి డి పి నగర అధ్యక్షుడు ఇలియాస్ పాషా,చెక్కా అనిల్ కుమార్, చిట్టూరి యువరాజ్,కట్టా అంజిబాబు, యేసు, జితేంద్ర,అన్నం బాబురావు,పద్మనాభుని శేఖర్,వెచ్చా సత్యనారాయణ, జయవరపు ప్రసాద్, ఊర సురేంద్ర, మామిడి కిషోర్, కారుమూరి రాజేంద్రప్రసాద్,పి వి ఫణి కుమార్, అకౌంటెంట్ బాలాజీ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**పొట్టిశ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేయాలి..** మోట మర్రి, తాడేపల్లి, మామిడి, సన్నిధి, గుడివాడ,వేముల, జల్లూరి, యండూరి,సామా, కొప్పర్తి, ఊర, అన్నం, దింటకుర్తి అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం గుర్తించి వర్ధంతి, జయంతి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని, రాష్ట్ర రాజధాని లో 25 ఎకరాల విస్తీర్ణం లో పొట్టిశ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేసి భావితరాల కు ఆయన త్యాగ నిరతి చాటి చెప్పాలని మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్, ప్రముఖ పారిశ్రామిక వేత్త తాడేపల్లి మెహెర్ బాబా, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీ కృష్ణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సన్నిధి సాయి, ప్రముఖ వ్యాపారవేత్త గుడివాడ మెహెర్ ప్రకాష్, కార్పొరేటర్లు అన్నం ఆనంద్, దీంటకూర్తి సుధాకర్,సామా కాంతారావు,వైసీపీ యూత్ విభాగం రాష్ట్ర కార్యదర్శి వేముల కృష్ణ,జల్లూరి గోపీ, యండూరి సురేష్, కొప్పర్తి రవిశంకర్, ఊర రామాంజనేయులు, అన్నం బాబురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## వినియోగదారుల ఫోరంలో కేసు దాఖలు చేసి (6,00,000) ఆరు లక్షల పొందిన మహిళ

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** తన భర్త మరణం పై ఇవ్వవలసిన ఇన్సూరెన్స్ కోసం కేసు దాఖలు చేసిన మహిళకు శుక్రవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు ఆరు లక్షల రూపాయలు చెక్ రూపేనా కృష్ణా జిల్లా వినియోగదారుల జిల్లా కమిషన్ ఎదుట అందజేశారు. గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామానికి చెందిన కడబాల మందులు (51) అనే చేనేత కార్మికుడు తన జీవితకాలంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ మచిలీపట్నం వారికి 3 లక్షల రూపాయలు సంవత్సరానికి ఇన్సూరెన్స్ తరపున పాలసీ తీసుకుని తన తమ్ముడు కడబల శ్రీనివాస్ రావు ను నామినీగా నియమించాడు ధర్మిల పాలసీ తీసుకున్న ఏడాది కి అనారోగ్య రీత్యా మరణించాడు. చనిపోయిన దరిమిలా పాలసీదారుడు భార్య కడపల ధనలక్ష్మి పాలసీ సొమ్ము కోసం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అధికారులు ఆశ్రయించింది అయితే ఇన్సూరెన్స్ కంపెనీ వారు చిన్న చిన్న అభ్యంతరాలతో ఇన్సూరెన్స్ క్లయిమ్ ఇవ్వడానికి నిరాకరించారు. మచిలీపట్నంకి చెందిన న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ద్వారా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారికి లీగల్ నోటీస్ ఇప్పించి న్యాయం కోసం జిల్లా వినియోగఫోరం లో కేసు దాఖలు చేసింది. కృష్ణాజిల్లా వినియోగదారుల ఫోరం నోటిస్ లు అందుకున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అధికారులు శుక్రవారం రాజీ చేసుకొని ఆరు లక్షల రూపాయలను చెక్కు రూపేనా వినియోగదారులకు అందజేశారు. శుక్రవారం జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్మన్ సభ్యుల సమక్షంలో చెక్కు అందుకున్న వినియోగదారురాలు తన కేసును ఉపసంహరించుకున్నారు.

## అమరజీవి చిరస్మరణీయులు కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద బజారునంద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి త్యాగం తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని, వారు చిరస్మరణీయులు అని, తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర అమరజీవి అని అన్నారు. డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు మన ప్రాంతం వాడైనందుకు మనమెంతో గర్వపడాలని అన్నారు. అమరజీవి చూపించిన పట్టుదల దీక్ష సేవా మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి శ్రీకాంత్, డాక్టర్ తన్నీరు మల్లికార్జున రావు, కొత్త వెంకటేశ్వర్లు,మురారిశెట్టి స్వామి,యాదాల శ్రీనివాసులు,మోదడుగు నరసింహం,ఇమ్మడి శెట్టి సుబ్బరాయుడు, కందగడ్ల వెంకటేశ్వర్లు, కాకుమాని ప్రవీణ్ కుమార్ , అల్లూరయ్య, మద్దాలి వెంకట నాగరాజా, ఓరుగంటి శంకర్, బొగ్గవరపు నరసింహం, కీర్తి సెల్ శ్రీను, కనుమర్లపూడి మురళి,చేగు శేషారావు, కోట వెంకటేశ్వర్లు, చీదెండ్ల సోమశేఖర్, అప్పల గుప్తా,నేరెళ్ల వెంకటేశ్వర్లు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కళ్లకు గంతల కట్టుకుని నిరసన తెలిపిన అంగన్వాడి టీచర్లు ఆయాలు

**కొండేపి, కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా కొండేపి ఎమ్మార్వో ఆఫీస్ నందు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ కనీస వేతనం 26,000 అమలు చేయాలంటూ కళ్ళకి నల్లగం తలు కట్టుకొని నిరసన తెలియజేసిన అంగన్వాడీ టీచర్లు. అంగనవాడి స్కూలుకు తాళాలు పగల కొట్టడం. అన్యాయమని. సిఐటి నాయకులు అన్నారు. కార్మిక వ్యవసాయక సంఘం. అధ్యక్షుడు మస్తాన్ మాట్లాడుతూ. ప్రభుత్వం అంగనవాడి పట్ల చిన్న చూస్తుందని. జగన్ చేతకాని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎమ్మార్వో ఆఫీస్ నుండి. ర్యాలీగా పాల్గొని. కామేపల్లి రోడ్ లోని గాంధీ మహాత్ముడికి వినతి పత్రం అందజేశారు. ఈ ర్యాలీకి మద్దతుగా. కొండపి జనసేన నాయకులు.పాల్గొన్నారు

## బాబాప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపిన లంకిశెట్టి




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్ కు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


## ఎంపీడీవో నాగేశ్వరరావుకు వినతిపత్రాన్ని అందజేసిన అంగన్వాడిలు..



**తిరువూరు,కలంకౌంటర్ :** తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయన్ని ముట్టడించి నాలుగోరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు.. ఎంపీడీవో నాగేశ్వరరావుకు వినతిపత్రాన్ని అందజేసిన అంగన్వాడిలు..తమకు అధికారుల నుండి వచ్చిన ఆదేశాల మేరకే అంగన్వాడి సెంటర్లో ఉన్న స్టాక్ ని తాళాలు పగలగొట్టి అర్హులైన ఇంకా ఇవ్వవలసిన వారు ఎవరు అయితే ఉన్నారో వారికి తమ ఇళ్ల వద్దకు సరుకులు పంపవలసి వచ్చిందని అంగన్వాడీలకు వివరణ ఇచ్చిన ఎంపీడీవో నాగేశ్వరరావు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్ - ప్రముఖ పారిశ్రామిక వేత్త మెహెర్ బాబా జన్మదిన వేడుకలు









**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్, ప్రముఖ పారిశ్రామిక వేత్త తాడేపల్లి మెహెర్ బాబా జన్మదిన వేడుకలు కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నగర ప్రముఖులు, వివిధ సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖ వ్యాపారులు పాల్గొన్నారు. తోలుత ఇద్దరినీ కలం కౌంటర్ దినపత్రిక తరపున గజమాలతో సన్మానించి వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహుకరించిన రవికుమార్.

**అభినందనలు....** పత్రికా రంగంలో విశిష్ట సేవలందిస్తూ .. నగరంలో ప్రముఖులు, స్నేహితులు జన్మదినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ ను శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడు మామిడి మురళీ కృష్ణ, సన్మాన గ్రహీతలు మోట మర్రి బాబా ప్రసాద్, తాడేపల్లి మెహెర్ బాబా అభినందించారు.





సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన పలమనేరు టీడీపీ నేత ఆర్.వి.సుభాష్ చంద్రబోస్ 2014 సార్వత్రిక ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గం నుంచి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీ చేసిన సుభాష్ చంద్రబోస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్, పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ.

**అమరావతి,కలంకౌంటర్ :**

# యువగళం విజయోత్సవ జైత్రయాత్ర సభకు ప్రత్యేక రైళ్లు





**అమరావతి,కలంకౌంటర్ :** యువగళం విజయోత్సవ జైత్రయాత్ర సభకు టీడీపీ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి 7 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు వెల్లడించింది. ఈ నెల 20న విజయనగరం జిల్లా భోగాపురం సమీపంలోని పోలేపల్లిలో భారీ సభ ఏర్పాటు చేసేందుకు టీడీపీ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ప్రత్యేక రైళ్లు ఈ నెల 19న చిత్తూరు, తిరుపతి, రైల్వే కోడూరు, అనంతపురం, ఆదోని, నెల్లూరు, మాచర్ల నుంచి ప్రారంభమై తర్వాతి రోజు విజయనగరం చేరుకోనున్నాయి. ఒక్కో రైలులో 1300 మంది ప్రయాణించేలా ఏర్పాట్లు చేశారు. మరోవైపు అద్దెకు బస్సులను సమకూర్చాల్సిందిగా ఆర్టీసీ అధికారులకు ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. జైత్రయాత్ర విజయోత్సవ సభకు టీడీపీ జనసేన అధినేతలు చంద్రబాబు పవన్ కల్యాణ్ తోపాటు బాలకృష్ణ ఈ సభకు హాజరుకానున్నారు. టీడీపీ-జనసేన పొత్తు ప్రకటన చేసిన తర్వాత ఒకే వేదికపైకి చంద్రబాబు, పవన్ రానుండటం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో రాష్ట్ర నలుమూలల నుంచి ఇరుపార్టీల శ్రేణులతో పాటు అభిమానులు భారీ ఎత్తున సభకు తరలివస్తారని అంచనా.

# వైభవంగా శ్రీ అంకమ్మ తల్లి అభిషేకం పల్లకి సేవ



**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే అభషేకం, పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి సోదరుడు ప్రభాకర్ రెడ్డి ఉభయ దాతలుగా వ్యవహరించారు. ప్రభాకర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్ధ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం, స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు. అంతకుముందు ఆయనకు ఘన స్వాగతం పలికిన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరి జీవికి నివాళులర్పించిన ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా..కందుకూరులోని పెద్ద బజార్ లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించినకందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి త్యాగ ఫలితం తెలుగు రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఆయన త్యాగం తెలుగు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని అన్నారు. అమరజీవి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కొత్తూరు వెంకట సుధాకర్, కొత్త వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, రాజా, చిలకపాటి మధుబాబు, రాయపాటి శ్రీనివాసరావు, పొడపాటి మహేష్, సవిడిబోయిన వెంకట కృష్ణ, షేక్ సలాం, పులి నాగరాజు, బద్దిపూడి శికామణి, షేక్ ఫిరోజ్, వేముల ప్రసాద్ ముప్పవరపు వేణు, గుమ్మ శివ, మచ్చ మనోహర్, లింగాబత్తిన మాల్యాద్రి, దార్ల సుబ్బారావు ఇతర నాయకులు పాల్గొన్నారు..

# రాజధానిలో అమరజీవి కాంస్య విగ్రహం, స్మృతి వనం ఏర్పాటు చేయాలి - దేవకి

## ● ఎమ్మెల్యే బుర్రా తో కలిసి అమరజీవికి నివాళులర్పించిన దేవకీ

అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి సందర్భంగా కనిగిరి పట్టణంలోని రామాలయం బజారు నందు ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మాదాల సుబ్బారావు ఆధ్వర్యంలో అమరజీవి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర ౼మానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శాసనసభ్యులు బుర్రా మధుసూ దన్ యాదవ్ తో కలిసి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ అమరజీవి త్యాగ ఫలితంగా తెలుగు రాష్ట్రం ఏర్పడిందని, తెలుగువారి హృదయా ల్లో చెరగని ముద్ర అమ-రజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమరజీవి నిస్వార్ధ త్యాగ ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని ఆయనను తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు అని



అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని లో అమరజీవి కాంస్య విగ్రహాన్ని, స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అని కాకుండా, నెల్లూరు జిల్లా కి పొట్టి శ్రీరాములు జిల్లా అని ప్రభుత్వం ప్రకటించాలని , అమరజీవి జన్మించిన పడమటి పల్లెలోని ఆయన నివాసాన్ని స్మారక భవనంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని దేవకి వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యులు బుర్రా వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గపూర్, దొంతులూరి ప్రకాశం, సుజాత రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు,రంగనాయకుల రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేనికి శ్రీనివాసులు, కొలిపర్తి వెంకటస్వామి, బచ్చు రమేష్, కొలిపాకులు శ్రీనివాస్, పులిశాంతి, దేవకి రాజీవ్, టీ మురళీ కృష్ణ, సుబ్రహ్మణ్యం, జిఎంఆర్, బి శ్రీను, బి వెంగయ్య, నరేష్, చంద్ర, మాణిక్యాలరావు, చక్కా వర తదితరులు పాల్గొన్నారు.

**-రవికుమార్,9346935672**

# డబుల్ సెంచరీ దాటిన ప్రకాశం విద్యార్థుల ప్రాంగణ ఎంపికలు

**కందుకూరు,కలంకౌంటర్ :** 208 మంది ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు, తమ ఫైనల్ ఇయర్ మొదటి సెమిస్టర్ పూర్తయ్యే నాటికి, వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు అయినటువంటి విప్రో, ఇంపార్, యం కోర్, Q- కనెక్ట్, సి.జి.ఐ మరియు ఎక్సెల్ ఆర్ లలో ఉద్యోగ అవకాశాలను పొందినట్లు కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ తెలిపారు. వివిధ మల్టీ నేషనల్ కంపెనీలలో పని చేసిన అనుభవం కన్నా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తాను పోషించిన పాత్ర తనకు చాలా తృప్తిని, ఆనందాన్ని కలిగించాయన్నారు శ్రీనివాస్. తమ కళాశాలలో చేరిన విద్యార్థులకు మంచి విద్యతో పాటు ఉద్యోగ భరోసా కల్పించడమే తన ధ్యేయమన్నారు. రాబోయే రోజుల్లో తనకున్న కార్పొరేట్ సంబంధాలతో మరిన్ని ప్రాంగణం ఎంపికలను కళాశాలలో నిర్వహిస్తామన్నారు. ఉద్యోగ అవకాశం పొందిన విద్యార్థులతో ఫోటోషూట్ లో పాల్గొన్న కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య విద్యార్థులతో, తమ కళాశాల అందించిన అవకాశాలను సమర్ధవంతంగా ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించినందుకు విద్యార్థులను అభినందించారు. సాఫ్ట్వేర్ ఉద్యోగ మాంద్యం ఉన్న ఈ తరుణంలో కూడా అధిక సంఖ్యలో ప్రకాశం విద్యార్థులు ఉద్యోగాలు



సాధించడంలో శ్రీనివాస్ రచించిన సమర్థ ప్రణాళికలు, వాటిని అమలు పరిచిన విధానమే కీలక భూమిక పోషించాయన్నారు. ఘన విజయాలు సాధించడంలో తమకు వెన్నుముకగా ఉండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న తమ కళాశాల అధ్యాపకుల పాత్రను మరువలేమన్నారు. ఉద్యోగం పొందిన విద్యార్థులు మాట్లాడుతూ, క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ నుండి ప్రాంగణ ఎంపిక తుది దశ వరకు తమ కళాశాల అందించిన సహాయ సహకారాల ద్వారా ఈ విజయాన్ని అందుకోగలిగామన్నారు. 16 సంవత్సరాలు హెచ్.సి.యల్ లో పనిచేసిన అనుభవం ఉన్న తమ కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రిటర్న్ ఎగ్జామ్స్, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్ మరియు హెచ్.ఆర్ ఇంటర్వ్యూస్ లాంటి దశలను విజయవంతంగా ఛేదించడానికి, చేసిన దిశా నిర్దేశం తమకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. స్వతహాగా డైరెక్టర్ అయి నప్పటికీ ప్లేస్ మెంట్ సెల్లో కీలక పాత్ర పోషించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన శ్రీనివాస్ కు విద్యార్థులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఫోటోషూట్ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వరపర్ల హరిబాబు, ఏ.ఓ దాసరి కొండల రావు, వివిధ డిపార్ట్మెంట్ల ప్లేస్మెంట్ కో ఆర్డినేటర్స్ బాలకృష్ణ, గద్దె సురేష్, యన్ మాధవ, కొల్ల కోటయ్య, శ్రీనివాస రెడ్డి, షరీఫ్ మరియు హెచ్.ఓ.డి లు విద్యార్థులతో పాటు పాల్గొన్నారు.

# నూతన ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజును ఎమ్మెల్యే బుర్రా తో కలిసి సన్మానించిన దేవకి

కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన సాల్మన్ రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ తో కలసి రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు సాల్మన్ రాజుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని పదవుల్లో బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పిస్తున్నారని అన్నారు.



సాల్మన్ రాజు కి శుభాకాంక్షలు తెలిపారు. దేవకీ మాట్లాడుతూ ఏఎంసీ చైర్మన్ గా సాల్మన్ రాజు కి అవకాశం వచ్చిందని, సాల్మన్ రాజు వైఎస్ఆర్సిపి పార్టీ కోసం ఎంతగానో కష్టపడిన వ్యక్తి అని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో ఏఎంసీ చైర్మన్ పదవి దళితులకు ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ దేనని అన్నారు.

**-రవికుమార్,9346935672**

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com